క్లుప్తంగా

జిల్లాస్థాయి క్రీడలకు విద్యార్థుల ఎంపిక



నెల్లికుదురు: జిల్లాస్థాయి ఖోఖో, కబడ్డీ పోటీలకు మండలంలోని ఆలేరు, నెల్లికుదురు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం రాందాస్, పీఈటీ కిషన్ తెలిపారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. కేసముద్రం మండల కేంద్రంలో జరిగిన జోన్ స్థాయి అండర్–14, 17 ఖోఖో, కబడ్డీ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులను అభినందించారు.

తైక్వాండో పోటీల్లో పతకాలు



మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రానికి చెందిన క్రీడాకారులు తైక్వాండో క్రీడల్లో పతకాలు సాధించారని తైక్వాండో జిల్లా అధ్యక్షుడు మహ్మద్ వాజిద్, ఉపాధ్యక్షుడు మహ్మద్ ఖాజపాష అన్నారు. జిల్లా కేంద్రంలో మంగళవారం వారు మాట్లాడారు. జగిత్యాలలో నిర్వహించిన పోటీల్లో 17మంది బాలురు, బాలికలు పాల్గొని పతకాలు సాధించారన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఆకుల రజినీకాంత్, కార్యదర్శి రమేష్, సభ్యులు సునీత, సమత, కోచ్‌లు కోసని మానస, నాగరాజు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పట్టణ యూత్ అధ్యక్షుడిగా శ్రీకాంత్



కేసముద్రం: కేసముద్రంస్టేషన్ పట్టణ బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడిగా రుద్ర శ్రీకాంత్ ఎన్నికైనట్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యక్షుడిగా ఎండి.హజార్, ప్రధాన కార్యదర్శి పొదిల్ల సాయి, సహాయ కార్యదర్శి నిమ్మరబోయిన భరత్, ప్రచార కార్యదర్శి వాంకుడోతు మురారి, కోశాధికారి వాంకుడోతు శివాజీ, కేసముద్రంస్టేషన్ పట్టణ సోషల్ మీడియా అధ్యక్షుడిగా చెల్లమల్ల కిరణ్ ఎన్నికైనట్లు పేర్కొన్నారు.

నియోజకవర్గ కన్వీనర్‌గా జగదీష్



గార్ల: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్‌గా గార్లకు చెందిన కొమ్రాజు జగదీష్‌ను నియమిస్తూ మంగళవారం ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ నియామక పత్రం అందజేశారు.

ఇంట్లో చోరీ

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని రామచంద్రాపురం కాలనీలో చోరీ జరిగి 3తులాల బంగారు, 25 తులాల వెండి ఆభరణాలు అపహరణకు గురయ్యాయని టౌన్ ఎస్సై విజయరాంకుమార్ మంగళవారం తెలిపారు. రామచంద్రాపురం కాలనీలో నివాసం ఉండే మల్లం ప్రదీప్ భార్య ఇటీవల మృతిచెందగా అతడు సోమవారం బంధువుల ఇంటికి నిద్రకు వెళ్లాడు. మంగళవారం వచ్చి చూసేసరికి ఇంటి తాళం పగలగొట్టి ఉండగా ఇంట్లోని బీరువాలో గల 3తులాల బంగారు, 25 తులాల వెండి ఆభరణాలు కనిపించకుండా పోయాయి. దీంతో బాధితుడు చోరీ జరిగిన విషయంపై పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలు

కురవి: సీరోలు మండలం చింతపల్లి శివారు సీరోలు క్రాస్ రోడ్డు వద్ద జాతీయ రహదారిపై ఆవులను బైక్ ఢీకొన్న సంఘటనలో ఒకరికి తీవ్ర గాయాలైనట్లు సీరోలు ఎస్సై రమాదేవి మంగళవారం రాత్రి తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం.. రూప్లా తండా జీపీకి చెందిన బానోత్ జవహర్‌లాల్ అనే వ్యక్తి పల్సర్ బైక్‌పై చింతపల్లి నుంచి వెళ్తుండగా సీరోలు క్రాస్ రోడ్డు వద్ద ఎదురుగా వస్తున్న ఆవులను ఢీకొని కిందపడిపోయాడు. దీంతో తలకు తీవ్ర గాయమైంది. వెంటనే గాయాలపాలైన జవహర్‌లాల్‌ను హుటాహుటిన మహబూబాబాద్ జనరల్ ఆస్పత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు. కాగా పరిస్థితి విషమించడంతో ఖమ్మం ఆస్పత్రికి తరలించినట్లు బాధితులు పేర్కొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

నర్సింహులపేట: మండల కేంద్రంలో పేకాట స్థావరాలపై దాడి చేసి ఏడుగురిని అరెస్ట్ చేసి రూ.10,500 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై సతీష్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రంలో మంగళవారం సాయంత్రం డంపింగ్ యార్డు సమీపంలో గుట్టల దగ్గర పేకాట ఆడుతున్న సమాచారం మేరకు పేకాట ఆడుతున్న శ్రీను, అనిల్, జగన్, వెంకట్‌రెడ్డి, వెంకన్న, మల్లికార్జున్, వీరన్నలను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

రైతులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

డోర్నకల్: కేంద్రంలో బీజేపీ నియంత పాలనను పారదోలేందుకు ప్రజలు ముందుకు రావాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టి వెంకన్న డిమాండ్ చేశారు. స్థానిక గాంధీ సెంటర్‌లో లఖీంపూర్ ఘటన, మోదీ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. లఖీంపూర్ ఘటనలో మృతి చెందిన రైతు కుటుంబాలకు న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో వెంకటరెడ్డి, శ్రీనివాస్, అశోక్‌కుమార్, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

కురవి: లఖీంపూర్ ఖేరీలో రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట మంగళవారం రైతు సంఘం ఆధ్వర్యంలో బ్లాక్‌డే కార్యక్రమం సందర్భంగా నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నల్లపు సుధాకర్, నాయకులు మల్సూర్, మల్లయ్య, కిషన్‌నాయక్, కృష్ణయ్య, మల్లయ్య, వెంకన్న, శ్రీను, వెంకన్న పాల్గొన్నారు.

నష్టపరిహారం చెల్లించాలి

నెహ్రూసెంటర్: రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళనలో అసువులు బాసిన రైతు కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని రైతు సంఘాల నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో రైతు సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గౌని ఐలయ్య, బీకేఎం



డోర్నకల్: గాంధీ సెంటర్‌లో నిరసన తెలుపుతున్న నాయకులు

యూ జిల్లా కార్యదర్శి చింతకుంట్ల వెంకన్న, ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అల్వాల వీరయ్య, ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మూల్కూరు జగ్గన్న, పాపయ్య, గుగులోత్ సక్రు పాల్గొన్నారు.

నెల్లికుదురు: లఖీంపూర్ ఘటనకు నిరసనగా స్థానిక అంబేడ్కర్ సెంటర్‌లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నల్లబాడ్జీలతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు తిలక్ బాబు, సైదులు, వెంకన్న, రవి, దేవ్ సింగ్ పాల్గొన్నారు.

కేసముద్రం: మండల కేంద్రంలోని మహాత్మాజ్యోతిరావుపూలే సెంటర్‌లో లఖీంపూర్ ఖేరీ ఘటనపై కార్మిక, రైతు సంఘాల నాయకులు నిరసన తెలిపారు. కార్యక్రమంలో రైతుసంఘం మండల ప్రధాన కార్యదర్శి బొబ్బాల యాకుబ్‌రెడ్డి, సీపీఎం మండల కార్యదర్శి మోడెం వెంకటేశ్వర్లు, సీఐటీయూ మండల కార్యదర్శి జల్లె జయరాజ్



నెహ్రూసెంటర్: మాట్లాడుతున్న రైతు సంఘాల నాయకులు



కేసముద్రం: నిరసన తెలుపుతున్న నాయకులు

పాల్గొన్నారు.

చిన్నగూడూరు: కేంద్ర ప్రభుత్వం రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని సీపీఎం జిల్లా నాయకులు గునిగంటి మోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో వ్యకాస జిల్లా కమిటీ సభ్యులు లింగయ్య, సీఐటీయూ మండల కన్వీనర్ రహీం పాషా పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

● ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

మహబూబాబాద్ రూరల్: ప్రజాసంక్షేమం ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. మండలంలోని ఆమనగల్, గుండాలగడ్డ తండా, పర్వతగిరి, బూరుకుంట తండా, కేశ్య తండా, ఇస్లావత్ తండా (ఎం) పరిధిలో బీటీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మంగళవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలు వచ్చిన సమయంలోనే కాంగ్రెస్, బీజేపీలు ప్రజల ముందుకు వచ్చి మాయమాటలు చెబుతారన్నారు. మూడోసారి ప్రభుత్వ ఏర్పాటుతో రాష్ట్రం, గ్రామాలు, తండాలు మరింత అభివృద్ధి చెందుతాయని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు మంగమ్మవెంకన్న, దస్మ, శ్యాంకుమార్, బాలకిషన్, వెంకన్న, నరేష్, పద్మవెంకటరెడ్డి, గ్రామ పార్టీల అధ్యక్షుడు ఉప్పలయ్య, శ్రీను, ఈశ్వర్, వెంకన్న, ఎంపీటీసీలు రామచందర్, యాకాంబరం, జెడ్పీటీసీ లూనావత్ ప్రియాంక, పీఏసీఎస్ చైర్మన్ నాయిని



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే శంకర్ నాయక్

రంజిత్, మండల అధ్యక్షుడు తేళ్ల శ్రీను పాల్గొన్నారు.

కుట్టు మిషన్ల పంపిణీ

మహబూబాబాద్: బడుగు బలహీన వర్గాల, ముస్లిం, మైనార్టీల ఆశాజ్యోతి సీఎం కేసీఆర్ అని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ కొనియాడారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం మైనార్టీ శాఖ ఆధ్వర్యంలో ముస్లిం మహిళలకు కుట్టు మిషన్‌లను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గం అన్నిరంగాల్లో అభివృద్ధి

● ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ

గార్ల: ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. మంగళవారం మండలంలో రూ.4.14 కోట్ల వ్యయంతో నిర్మించిన బీటీ, సీసీ రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. మండలంలో ప్రతీగ్రామం వదిలిపెట్టకుండా అన్నిగ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మించామని పేర్కొన్నారు. గార్ల వయా పూమ్యాతండా, సేరిపురం సీతంపేట వరకు 7కిలోమీటర్ల మేర రూ.2కోట్ల వ్యయంతో నిర్మించిన బీటీ రోడ్డును ఆమె ప్రారంభించారు. ఇల్లందు నియోజకవర్గంలో గతంలో ఏ ఎమ్మెల్యే చేయని విధంగా నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. ప్రధాన సమస్య అయిన పాకాల ఏటిపై హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణం కోసం రూ.15 కోట్లు నిధులు మంజూరు చేశానని త్వరలో బ్రిడ్జి నిర్మాణానికి సైతం శంకుస్థాపన చేస్తానని ఆమె వెల్లడించారు. అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు. అనంతరం పల్లెప్రగతిలో భాగంగా మండలంలో ఏర్పాటు చేసిన 33 క్రీడామైదానాలకు గాను ప్రభుత్వం మంజూరు



సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే హరిప్రియ

చేసిన 33 స్పోర్ట్స్ కిట్లను ఎమ్మెల్యే క్రీడాకారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ శివాజీచౌహాన్, మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, ఎంపీటీసీ శీలంశెట్టి రమేష్, సర్పంచ్‌లు అజ్మీర బన్సీలాల్, ధరావత్ సక్రు, కోఆప్షన్ ఎండి ఖదీర్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి లింగాల ఉమేష్ పాల్గొన్నారు.

బతుకమ్మ చీరల పంపిణీ

గార్ల: మండలంలోని పీక్లీతండాలో ఎమ్మెల్యే హరిప్రియ చేతుల మీదుగా బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ శివాజీచౌహాన్, తహసీల్దార్ స్వాతిబిందు, ఎంపీడీఓ రవీందర్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

బదిలీల ప్రక్రియ చేపట్టాలి

మహబూబాబాద్ అర్బన్: ఉపాధ్యాయుల ప్రమోషన్ల అనంతరమే బదిలీల ప్రక్రియ చేపట్టాలని టీపీటీఎఫ్ మానుకోట మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాచకొండ ఉపేందర్, సజ్జనము విద్యాసాగర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో మంగళవారం వారు మాట్లాడారు. 8ఏళ్లుగా ప్రమోషన్లకు నోచుకోకుండా సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు చాలా మంది అదే క్యాడర్‌లో రిటైర్ పోతున్నారన్నారు.

కళలతో చైతన్యవంతం చేయాలి

గార్ల: కళాకారులు పాలకుల ప్రజావ్యతిరేక పాలనపై కళారూపాలతో ప్రజలను చైతన్యవంతం చేయాలని ప్రజానాట్యమండలి రాష్ట్ర సహాయ కార్యదర్శి వేముల సదానందం పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కళలను పట్టించుకోవడం లేదని, సాంస్కృతిక కళారూపాలను ప్రదర్శిస్తున్న కళాకారులను గుర్తించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ నక్కా సైదులు, శ్రీనివాస్, వెంకన్న పాల్గొన్నారు.

ఐఆర్‌పై ప్రభుత్వం పునరాలోచించాలి



మాట్లాడుతున్న శ్రీశైలం

మహబూబాబాద్ రూరల్: ఆకాశాన్నంటుతున్న నిత్యావసర సరుకుల ధరలను తగ్గించడంలోనే కాకుండా ధరలకు అనుగుణంగా ఉద్యోగుల వేతనాలు పెంచడంలో కూడా ప్రభుత్వం విఫలమైందని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు చుంచు శ్రీశైలం అన్నారు. ఉద్యోగులకు అత్యంత స్వల్పంగా ఐదు శాతం మధ్యంతర భృతి ప్రకటించడంపై ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి మంగళవారం నిరసన తెలిపారు. మండలంలోని మల్యాల ప్రాథమికోన్నత పాఠశాల జరిగిన నిరసనలో పాల్గొని శ్రీశైలం మాట్లాడారు. పెరిగిన ధరలకు అనుగుణంగా 18శాతం ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు సురేందర్, రాంజీ, వీరేశం, రాము పాల్గొన్నారు.

మహబూబాబాద్ అర్బన్: ప్రభుత్వం 5శాతం ఐఆర్ ప్రకటించడం దారుణమని దీనిపై ప్రభుత్వం ఐఆర్ గురించి పునరాలోచించాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు సంక బద్రినారాయణ అన్నారు. జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడారు. ప్రభుత్వం 20శాతం ఐఆర్ ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్ రెడ్డి, రాంజీ పాల్గొన్నారు.

పాదయాత్ర వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

నెహ్రూసెంటర్: ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని మందకృష్ణ మాదిగ చేపట్టిన విశ్వరూప మహాపాదయాత్ర విజయవంతం చేయాలని ఎంఆర్‌పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ బిర్రు మహేందర్ మాదిగ, రాష్ట్ర కార్యదర్శి దుప్పెల్లి అనిల్‌కుమార్‌మాదిగ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో పాదయాత్ర పోస్టర్లను మంగళవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అక్టోబర్ 7వ తేదీన అలంపూర్ నుంచి హైదరాబాద్ వరకు ఈ పాదయాత్ర కొనసాగుతుందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ చేపట్టే వరకు ఉద్యమం ఆగదని పేర్కొన్నారు.



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షురాలు ఎండి.రజియాబేగం, ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షురాలు కత్తుల రేణుక, ఉపేంద్ర, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మున్సిపల్ సమావేశం నిర్వహించాలి

మహబూబాబాద్: ఎన్నికల నేపథ్యంలో అభివృద్ధి పనుల జాప్యం సంక్షేమ పథకాల అమలుపై మున్సిపల్ సమావేశంను వెంటనే నిర్వహించాలని సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్‌సారధిరెడ్డి, కౌన్సిలర్ బి.సీరజారెడ్డి ధర్మన్న డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో మంగళవారం వారు మాట్లాడుతూ.. పట్టణంలో అనేక సమస్యలు నెలకొన్నాయని వాటిపై చర్చించి, తక్షణమే జనరల్ బాడీ సమావేశం నిర్వహించాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ, సీజనల్ వ్యాధులు, గ్రీన్‌ల్యాండ్ లాంటి సమస్యలతోపాటు రాబోయే మూడునెలల ఎన్నికల కాలంలో మున్సిపల్ సంబంధిత పనుల నిర్వహణ, జనరల్ ఫండ్ తదితర వాటిపై ముందస్తుగా తగిన ప్రణాళికబద్ధ చర్యలు తక్షణమే తీసుకోవాలన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల భిక్షాటన



డోర్నకల్: భిక్షాటన చేస్తున్న కార్మికులు

కురవి: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సీఐటీయూ మండల కన్వీనర్ పోతుగంటి మల్లయ్య అన్నారు. మంగళవారం దీక్షకు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వడ్లకొండ జయమ్మ, పగిడి లక్ష్మీ, బుడమ రాధిక, భాష, గోపమ్మ, ఎల్లుట్ల సువర్ణ పాల్గొన్నారు.

డోర్నకల్: మధ్యాహ్న భోజన కార్మికులు పట్టణంలో భిక్షాటన చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి దాసరి మల్లేశం, ధనలక్ష్మి, పద్మ, లక్ష్మి, గడ్డం దుర్గ పాల్గొన్నారు.

మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

డోర్నకల్: కేంద్రం ద్వారా తెలంగాణాలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించడం లేదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు రాంచందర్‌రావు అన్నారు. తెలంగాణాలో పసుపు బోర్డు, గిరిజన యునివర్సిటీ ఏర్పాటును హర్షిస్తూ స్థానిక బీజేపీ కార్యాలయంలో మంగళవారం ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ నాయకులు గుగులోత్ లక్ష్మణ్‌నాయక్, చీకటి మహేష్‌గౌడ్, మండల అధ్యక్షుడు బాసాని నాగేశ్వర్‌రావు, పట్టణ అధ్యక్షుడు దేవా, నాయకులు చెరుకుపల్లి వెంకటమనోహర్, గణేష్‌నాయక్, ఉపేందర్, రెహమాన్, తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురు: మండలంలోని అంబేడ్కర్ సెంటర్‌లో ప్రధాని మోదీ చిత్ర పటానికి బీజేపీ నాయకులు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి మధన్, మండల అధ్యక్షుడు చందు రాజు పాల్గొన్నారు.



పాలాభిషేకం చేస్తున్న నాయకులు

ఎమ్మెల్యే రెడ్యానాయక్‌తోనే అభివృద్ధి

కురవి: కురవి, సీరోలు మండలాల్లో ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోటలాలయ్య, బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి బజ్జూరి పిచ్చిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మొగిలిచర్ల శివారు జగ్యాతండాలో నేడు(బుధవారం) రెడ్యానాయక్ చేపట్టనున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. కార్యక్రమంలో నాయకులు రామునాయక్, రవి, రాంచంద్రయ్య, వెంకట్యానాయక్, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మండలంలోని నేరడ గ్రామంలోని ఎస్సీ కాలనీలో రూ.10లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను కురవి సొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు మధు, నాగరాజు, ఉపేందర్ పాల్గొన్నారు.

కేవీపీఎస్ ఆవిర్భావ వేడుకలు

మరిపెడ రూరల్: 25 ఏళ్ల ఉద్యమ ప్రస్థానంలో కేవీపీఎస్ పాత్ర ఎంతో ఉందని సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జిన్నా లచ్చయ్య అన్నారు. మండలంలోని ఎడ్జెర్ల గ్రామంలో కేవీపీఎస్ ఆవిర్భావ వేడుకలను సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు విజయ్, రమేష్, గోపి, మధుసూదన్, మల్లేశం, మహేష్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

స్థలం కేటాయింపు

మహబూబాబాద్: జిల్లా కేంద్రం శివారు గుమ్ముడూర్ ప్రాంతంలో 12ఎకరాల స్థలాన్ని ఆటోనగర్‌కు కేయించారని కౌన్సిలర్ ఎడ్ల వేణు తెలిపారు. కాగా అందుకు సహకరించిన ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావును మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

నేడు ఉప తపాలా కార్యాలయం ప్రారంభం

నర్సింహులపేట: నర్సింహులపేట మండల కేంద్రంకు ఉప తపాలా కార్యాలయం(సబ్ పోస్ట్ ఆఫీస్)నూతనంగా మంజూరు కావడంతో నేడు మండల కేంద్రంలో బుధవారం ప్రారంభం చేస్తున్నట్లు తొర్రూర్ సబ్ డివిజనల్ పోస్టల్ అధికారి సైదానాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఉద్యమకారులను ఆదుకోవాలి

బయ్యారం: తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాలని ఉద్యమ నాయకులు రెంటాల బుచ్చిరెడ్డి అన్నారు. మంగళవారం బయ్యారంలో దీక్షను ఆయన ప్రారంభించాడు. కార్యక్రమంలో ఉద్యమకారులు రామారావు, వీరభద్రం, పుల్లయ్య, ఉప్పల్‌రెడ్డి, శరబంధు, శ్రీనివాస్‌రెడ్డి, లింగయ్య, వీరన్న పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో లాభాలు

దంతాలపల్లి: ఆయిల్ పామ్ సాగుతో రైతులకు అనేక లాభాలు ఉన్నాయని మండల వ్యవసాయ శాఖ అధికారి కుమార్‌యాదవ్, తొర్రూర్ డివిజన్ ఉద్యాన వనశాఖ అధికారి రాకేష్ అన్నారు. మండలకేంద్రంలో గల బొడ్లాడ క్రాస్‌రోడ్డు వద్ద గల రైతువేదికలో మంగళవారం ఆయిల్‌పామ్ సాగుపై, మిరప పంటలో వచ్చే వివిధ తెగుళ్లపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.

నేడు విద్యుత్ వినియోగదారుల సదస్సు

దంతాలపల్లి: నేడు నెల్లికుదురు మండల కేంద్రంలో విద్యుత్ వినియోగదారుల సదస్సు నిర్వహించనునట్లు విద్యుత్ శాఖ తొర్రూర్ డీఈ మధుసూదన్ మంగళవారం తెలిపారు.

ఆశీర్వదించండి

దంతాలపల్లి: ఉద్యమ బిడ్డను ఆశీర్వదించాలని బీజేపీ నాయకుడు లూనవత్ నెహ్రూనాయక్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ సాధన ఉద్యమంలో అనేక పోరాటాలు చేశానని, నాలాంటి ఉద్యమ బిడ్డకు టికెట్ ఇస్తే ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను ఓటమి పాలు చేస్తానని ఆయన ఆశాభావం వ్యక్తం చేశాడు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దాసరి మురళీ, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు సారెడ్డి రాణిరెడ్డి పాల్గొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం


పెద్దవంగర: సర్వసభ్య సమావేశంలో మండల పరిషత్ కార్యాలయంలో నేడు ఉదయం 11గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

సేంద్రియ సాగు పరిశీలన



కురవి: మండంలోని నల్లెల్ల శివారు గాజ తండాలో దారావత్ బాబులాల్ సేంద్రియ ఎరువులతో సాగు చేస్తున్న మిర్చి పంటను ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం వరంగల్‌కు చెందిన బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థులు మంగళవారం పరిశీలించారు. విద్యార్థినులు హరిప్రియ, కీర్తన, ప్రవళిక, రంజని, రికిత పాల్గొన్నారు.

ముందస్తు అరెస్టు



కురవి: చలో హైదరాబాద్ కార్యక్రమం సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని అంగన్‌వాడీ ఉద్యోగులను, సెకండ్ ఏఎన్ఎంలను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

డోర్నకల్: చలో హైదరాబాద్ నేపథ్యంలో పలు గ్రామాలకు చెందిన సెకండ్ ఏఎన్ఎంలను మంగళవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సువర్ణ, విజయ, రజిత, రాణి, సుప్రియ తదితరులను పోలీసులు అదుపులోకి తీసుకుని మధ్యాహ్నం విడిచిపెట్టారు.

కలప పట్టివేత



గూడూరు: మండలంలోని మట్టెవాడ శివారు కార్లాయి శివారులో, దొరవారితిమ్మాపురం చెందిన పిడబోయిన రాకేష్, పూనెం సారయ్య, పిడబోయిన విజయ్‌కుమార్ అనే ముగ్గురు వ్యక్తులు అక్రమంగా ట్రాక్టర్‌లో తునికి మొద్దులను తరలిస్తుండగా పట్టుకున్నట్లు కార్లాయి టాస్క్‌ఫోర్స్ ఎఫ్ఎస్ఓ శ్రీను మంగళవారం తెలిపారు. రూ. లక్ష 3వేల విలువైన తునికి దుంగలను పట్టుకొని వారిపై కేసు నమోదు చేసి, ట్రాక్టర్ సీజ్ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మర్రిమిట్ల ఎఫ్ఎస్ఓ జగ్గయ్య, ఎఫ్‌బీఓ మోహన్, కార్తీక్, మొగిలయ్య బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

కార్యకర్తలే పార్టీకి బలం

గూడూరు: కాంగ్రెస్ పార్టీకి గ్రామ పార్టీ కార్యకర్తలే బలమని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్ అన్నారు. మంగళవారం గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు. బ్రాహ్మణపల్లి గ్రామ అధ్యక్షుడిగా సమ్మెట శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షుడు బాదావత్ రాందాస్, ప్రధాన కార్యదర్శి పబ్బోజు యాకాచారి, యువజన అధ్యక్షుడు బుర్ర రమేష్, ఏపూరు అధ్యక్షుడిగా బానోతు జయరామ్, ఉపాధ్యక్షుడిగా వీరబోయిన లింగన్న, ప్రధాన కార్యదర్శి బానోతు ఈశ్వర్, మచ్చర్ల అధ్యక్షుడుగా కొట్టెం వెంకన్న, ఉపాధ్యక్షుడు ఈసం నర్సయ్య, ప్రధాన కార్యదర్శి బొమ్మ వెంకన్నగౌడ్, శ్రీహనుమాన్‌తండా అధ్యక్షుడిగా ఆంగోతు రవీందర్, ఉపాధ్యక్షుడిగా ఆంగోతు చందు, ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ నరేష్, యువజన అధ్యక్షుడు భూక్య చందూలాల్, బొల్లెపల్లి అధ్యక్షుడిగా ఎర్ర గట్టుమల్లు, ఉపాధ్యక్షుడు తంగెళ్లపెల్లి సోమనర్సయ్య, ప్రధాన కార్యదర్శి బుర్ర లింగమూర్తిని ఎన్నుకున్నారు.

పంపిణీకి బతుకమ్మ చీరలు సిద్ధం

డోర్నకల్: బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మహిళలకు పంపిణీ చేసేందుకు చీరలను సిద్ధం చేశారు. ఎంపీడీఓ కార్యాలయంలో కార్యదర్శులు, రేషన్ డీలర్లతో తహసీల్దార్ నాగభవాని, ఎంపీడీఓ చలపతిరావు, ఏపీఓ శంకర్ నాయక్, ఎపీఓ మున్వర్‌బేగ్ సమావేశం నిర్వహించారు. బుధవారం నుంచి పంపిణీ ప్రారంభించాలని అధికారులు ఆదేశించారు.

చిన్నగూడూరు: తహసీల్దార్ కార్యాలయానికి బతుకమ్మ చీరలు చేరుకున్నాయని తహసీల్దార్ మహబూబ్ అలీ తెలిపాడు. ఆర్ఐ వెంకన్న ఉన్నారు.

పెద్దవంగర: బతుకమ్మ చీరల పంపిణీ మండల పరిధిలో నేటి నుంచి ప్రారంభిస్తున్నట్లు తహసీల్దార్ మహేందర్ తెలిపారు.

నెల్లికుదురు: మండలానికి 15వేల బతుకమ్మ చీరలు వచ్చినట్లు ఎంపీడీఓ శేషాద్రి తెలిపారు. మంగళవారం ఎంపీడీఓ విలేకరులతో మాట్లాడుతూ.. ఎంపీడీఓ కార్యాయలంలో ఉన్న బతుకమ్మ చీరలను వివిధ గ్రామాల రేషన్ డీలర్లకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.